క్లుప్తంగా

అమ్మవారికి అభిషేకాలు



అమ్మవారికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి అర్చకులు ఆదివారం పంచామృతాభి షేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం దేవస్థానం కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద, వైస్ చైర్మన్ సూరు కుమార్ నేతృత్వంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి సన్మానం



ఉపాధ్యాయుడు గోపాలకృష్ణను సన్మానిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


జామి: మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు ఆంద్ర గోపాలకృష్ణ విజయనగరంలోని అయ్యన్నపేట ప్రభుత్వ పాఠశాలలో పని చేసి ఇటీవల ఉద్యోగ విరమణ చేశారు. ఆయన్ని స్థానిక దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు, గ్రామస్తులు మండల కేంద్రంలో ఆదివారం సన్మానిం చారు. అతిథులుగా హాజరైన జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని అన్నారు. ఉపాధ్యాయుడు గోపాలకృష్ణ ఎంతోమంది విద్యార్థు లను ఉన్నతవంతులుగా తీర్చి దిద్దడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, స్థానిక సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఉప సర్పంచ్ అల్లు పద్మ, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ సీహెచ్.సత్యారావు, దేవాంగుల సంఘం నేతలు పాల్గొన్నారు.

నేడు బూత్ కమిటీల విస్తృతస్థాయి సమావేశం

చీపురుపల్లి: నియోజవకర్గంలోని చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ బూత్ కమిటీల నియోజకవర్గస్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు గరివిడిలోని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు ఆఫీస్‌లో ఈ సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఉన్న బూత్ కమిటీల సభ్యులు హాజరు కావాలని కోరారు. సమావేశానికి వైఎస్సార్‌సీపీ రీజినల్ డిప్యూటీ కో–ఆర్డినేటర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ హాజరుకానున్నారని పేర్కొన్నారు.

బ్రాహ్మణ సంక్షేమానికి కృషి

• డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



కోలగట్ల వీరభద్రస్వామిని సత్కరిస్తున్న బ్రాహ్మణ సంక్షేమ సంఘ మహిళా విభాగం ప్రతినిధులు

విజయనగరం టౌన్: బ్రాహ్మణ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నానని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. విజయనగరం జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రింగురోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ స్పీకర్ కోలగట్లకు సమాఖ్య ప్రతినిధులు, వేదపండితులు వేదమంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ, తాను సమాజ సేవకుడినని, నిరంతరం ప్రజల సంక్షేమానికే కృషి చేస్తున్నాని తెలిపారు. అనంతరం నిర్వాహకులు కోలగట్లను సత్కరించారు. కార్యక్రమంలో పీబీ శ్రీనివాస్, కట్టమూరి చంద్రశేఖర్, ధవళ సర్వేశ్వరరావు, డాక్టర్ ఎ.గోపాలరావు, గన్నవరపు శ్రీనివాస్, దామరాజు శంకరం, కె.సరోజిని, కేజే శర్మ, వై.ప్రభు మాస్టారు, ఎస్.శ్రీనివాస్, వీఎస్ఎన్ కుమార్, భానురాజా, భమిడిపాటి రామ్‌కుమార్ శర్మ, ఆర్.సత్యనారాయణ శర్మ, గీతాశర్మ, పాణంగిపల్లి భానుమతి, జి.మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

చుక్కల మందుకు చక్కని స్పందన



జామి: జామిలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ గొర్లె సరయు

రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజక వర్గా ల్లో విజయవంతమైంది. పీహెచ్‌సీల వైద్యాధికారుల పర్యవేక్షణలో అయిదేళ్లలోపు చిన్నారులకు వైద్యారోగ్యశాఖ సిబ్బంది పోలియో చుక్కల మందు వేశారు. పలుగ్రామాల్లో కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణంలో అంతా భాగస్వా ములమవుదామని పిలుపునిచ్చారు. పీహెచ్‌సీలు, హెల్త్ సబ్‌సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, సచివాలయాలు, పాఠశాలలు, ఆర్టీసీ కాంప్లెక్స్‌లు, రైల్వే స్టేషన్‌ల లో బూత్‌లు ఏర్పాటు చేశారు. ఇటుక బట్టీల వద్దకు వైద్యసిబ్బంది వెళ్లి కార్మికుల పిల్లలకు చుక్కల మందు వేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. భాస్కరరావు, జిల్లా మలేరియా అధికారి వై.మణి, డీపీహెచ్ఎన్ఓ ఎం.సత్యవతి పలు గ్రామాల్లో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్



బొండపల్లి: ఒంపల్లిలో ఇటుక బట్టీల వద్ద చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి భాస్కరరావు



వేపాడ: నర్సిపల్లి మెట్టవద్ద కార్మికుల పిల్లలకు చుక్కలమందు వేస్తున్న డాక్టర్ రమాదేవి



జామి: లొట్లపల్లిలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ సబ్బవరపు అరుణ



బొండపల్లి: బొండపల్లిలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, వైద్య సిబ్బంది



గుర్ల: గుర్ల హెల్త్ సబ్‌సెంటర్‌లో పోలియో చుక్కలు వేస్తున్న నాయకులు సూర్యనారాయణరాజు, సన్యాసినాయుడు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి పీహెచ్‌సీలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి రాజ్యలక్ష్మి



లక్కవరపుకోట: జమ్మాదేవిపేటలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యుడు అనిల్‌కుమార్



కొత్తవలస: కొత్తవలస ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న ఆరోగ్యశాఖ సిబ్బంది



కొత్తవలస: కొత్తవలసలో చిన్నారికి చుక్కల మందు వేస్తున్న ఎంపీపీ గోపమ్మ, తదితరులు



దత్తిరాజేరు: తాడెందొరవలసలో కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారి రఘు



చీపురుపల్లి: చీపురుపల్లి సచివాలయం-4 పరిధిలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ



గజపతినగరం: గజపతినగరంలో చిన్నారులకు పోలియో చుక్కలను వేస్తున్న ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక



గజపతినగరం: దావాలపేటలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వెంకటరావు



గంట్యాడ: రామవరంలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ హైమావతి



గంట్యాడ: నీలావతిలో చిన్నారికి చుక్కల మందు వేస్తున్న జెడ్పీటీసీ నరసింహమూర్తి



శృంగవరపుకోట: ఎస్.కోటలో పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ హారిక



వేపాడ: వీలుపర్తిలో పిల్లలకు చుక్కల మందు వేస్తున్న డాక్టర్ ధరణి



మెరకముడిదాం: ఊటపల్లిలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ వెంకటలక్ష్మి



వేపాడ: వేపాడలో చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న సర్పంచ్ అర్జునమ్మ



చీపురుపల్లిరూరల్(గరివిడి): అర్తమూరులో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ కుమార్

ఏఐ ల్యాబ్‌ను సద్వినియోగించుకోవాలి

• జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



ఏఐ ల్యాబ్ సేవల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుంటున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

చీపురుపల్లి: రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ల్యాబ్‌ను విద్యార్థులు సద్వినియోగించుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధతో ఇంటెల్ ఇండియా, ప్రభుత్వం సమన్వయంతో ఏర్పాటు చేసిన ఈ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ల్యాబ్‌ను ఆదివారం ఆయన సందర్శించారు. ఏఐ ల్యాబ్ ఉపయోగాల గురించి అక్క డి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ చీపురుపల్లి ప్రాంత విద్యార్థులకు ఇదొక చక్కని అవకాశమని, ప్రత్యేక కార్యాచరణతో ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని కోరారు. కార్పొ రేట్ విద్యా సంస్థల్లో సైతం లేని ఇలాంటి ల్యాబ్ సౌకర్యాన్ని ప్రభుత్వ పాఠశాలలో తొ మ్మిదవ తరగతి నుంచే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. డీఈఓ ప్రేమ్‌కుమార్, వైఎస్సార్‌సీ పీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాల నాయుడు, సువ్వాడ అప్పలనాయుడు, దాల య్య తదితరులు పాల్గొన్నారు.

తారురోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



జె.గుమడాంలో రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్ చిన్నమ్మ, నాయకులు

బొండపల్లి: మండలంలోని యడ్లపాలెం గ్రామం నుంచి జె.గుమడాం వరకు కిలోమీటర్ మేర తారు రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ మంత్రి చిన్నమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మట్టిరోడ్డు మీదుగా వర్షాకాలంలో రాకపోకలు సాగించేందుకు యడ్లపాలెం, జె.గుమడాం గ్రామస్తులు ఇబ్బందులు పడేవారని అన్నారు. సమస్యను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యకు వివరించగా, ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తారురోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయించారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మంత్రి గోవింద, సాలాపు పెంటంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రతిష్ట

కొత్తవలస: దేవాడ సమీపంలో నిర్మించిన ముత్యాలమ్మతల్లి గుడిప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం సమన్వయకర్త బొ త్స ఝాన్సీలక్ష్మి,ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాష్ట్రవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. దేవాడ,ముసిరాం సర్పంచ్‌లు జయలక్ష్మి, రాములమ్మ పాల్గొన్నారు.

నేడు ప్రజావేదిక

దత్తిరాజేరు: మండలంలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో చేసిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన సోషల్ ఆడిట్‌పై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఆపథకం ఏపీఓ వెంకటప్పలనాయుడు ఆదివారం తెలిపారు. ప్రజావేదికలో జిల్లా అధికారులతో పాటు ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రాజేశ్వరి పాల్గొంటారని, మండల ప్రజాప్రతినిధులు, వేతనదారులు హాజరు కావాలని కోరారు.

శాలివాహనుల సంపూర్ణ మద్దతు వైఎస్సార్‌సీపీకే...

విజయనగరం: ప్రజారంజక పాలన అందిస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం అన్నారు. దాసన్నపేటలోని కుమ్మరి శాలివాహన సంఘ భవనంలో ఆదివారం సమావేశమయ్యారు. రాజకీయంగా పలుఅంశాలపై చర్చించారు.సీఎం జగన్ నాయకత్వాన్ని బలపరిచి మరోసారి గెలిపించుకుంటే తమ సామాజికవర్గానికి మరింత మంచి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రోత్సాహం



మెరకముడిదాం: యువకులకు క్రికెట్ కిట్లు అందజేస్తున్న బొత్స సందీప్‌బాబు, తదితరులు



గజపతినగరం: యువకులకు క్రికెట్ కిట్లు అందజేస్తున్న బొత్స సాయిగురునాయుడు

మెరకముడిదాం/బొండపల్లి/గజపతినగరం: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నారని, సీఎంను ఆదర్శంగా తీసుకుని క్రీడల అభివృద్ధికి ధీర ఫౌండేషన్ తరఫున తమవంతు ప్రోత్సాహం అందిస్తున్నామని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు సందీప్‌బాబు, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తనయుడు సాయిగురునాయుడు అన్నారు. ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెరకముడిదాం, బొండపల్లి, గజపతినగరం మండలాల యువతకు ఆదివారం వేర్వే రుగా క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. మెరకముడిదాంలో మండలంలోని పలు గ్రామాల యువకులకు బొత్స సందీప్ మెరకముడిదాంలో, బొండపల్లి మండలం యువతకు గొట్లాం సత్య ఫంక్షన్‌హాల్‌లో, గజపతినగరం మండలం యువతకు గజపతినగరం వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణలో బొత్స సాయిగురునాయుడు క్రికెట్ కిట్లు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ధీర ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సేవలను మరింత విస్తృతం చేయనున్నట్లు చెప్పారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడంతో పాటు, పేద విద్యార్థుల చదువులకు తమ వంతు సహాయం అందిస్తున్నామని, నిరుద్యోగులకు కాంపిటేటివ్ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. మెరకముడిదాంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.వి.రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, పప్పల కృష్ణమూర్తి, కె.గుర్రాజు, లెంక భాస్కరరావు, ఎస్.రామ కృష్ణ మాస్టారు, బొండపల్లిలో ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, బొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ బి.వి.ప్రభూజీరాజు, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలునాయుడు, మాజీ ఎంపీపీ బండారు బంగారం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నం నాయుడు, గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు మీసాల తులసీరాం, బోడసింగి జగదీశ్వరరావు, వేంద్రాం, ముద్దూరు గ్రామాల సర్పంచ్‌లు కర్రోతు శ్రీనివాసరావు, మునకాల పైడిపునాయుడు, గజపతినగరంలో జెడ్పీటీసీ సభ్యుడు గారతవుడు, ఆ మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కె.ఆదినారాయణ, పురిటిపెంట వైస్ సర్పంచ్ మండల సురేష్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఎస్.పైడిరాజు, నాయకులు లెంక గణేష్,మజ్జి రామకృష్ణ ,పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన

• ప్రభుత్వ భవనాలు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి బొత్స సత్యనారాయణ



రైతు భరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ



బ్రిడ్జిని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స, తదితరులు

గజపతినగరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను నెలకొల్పి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారని, ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చార ని రాష్ట విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నా రు. మండలంలోని గంగచోళ్ల పెంట గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ కేంద్రం భవనాలను, చంపావతిన దిపై ఏపీఆర్ఆర్‌పీ నిధులు రూ.4.30 కోట్లతో నిర్మించిన వంతెనను శనివారం ఆయన ప్రారంభించారు. ఈసం దర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ గతంలో గ్రామాలకు తాము వచ్చేటప్పుడు ప్రజల నుంచి వందల సంఖ్యలో వినతి పత్రా లు అందేవని, సచివాలయవ్యవస్థ వచ్చిన తర్వాత ఒక్క వినతి కూడా రావడం లేదంటే..ప్రజాసమస్యలు గ్రామాల్లోనే పరిష్కారమవుతున్నాయనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని అన్నారు. గ్రామాల్లో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని సేవలనూ ఊరిలోనే ప్రజలకు అందిస్తున్నామన్నారు.గడిచిన నాలుగున్నరేళ్లలో గంగచోళ్లపెంట గ్రా మంలో ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ప్ర జలకు రూ.14కోట్లు అందజేసిందని, ఎక్కడైనా ఒక్కరూపా యి అయినా అవినీతి జరిగిందా, ఎవరైనా లంచం అడిగా రా అని ప్రజలను ప్రశ్నించారు.ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎ మ్మెల్సీ పి.సురేష్ బాబు, సహాయ కలెక్టర్ వెంకటత్రివినా గ్, బొబ్బిలి ఆర్డీఓ కె.సందీప్, ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్పీటీసీ గారతవుడు, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ ప్రసా ద్, పీఆర్ డీఈ ప్రసాద్, ఏఈ అప్పలనాయుడు, యువ నాయకులు బొత్స సాయి గురునాయుడు, సర్పంచ్ సంగమయ్య, ఎంపీటీసీ పైడన్న,మండల నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాథ్, శ్రీధర్,సామంతులు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.